అమ్మ ఆవు ఇల్లు ఈగ చదివా ఆనాడు ప్రేమ వలపు మనసు మమత చదివా ఈనాడు

ఇంకా ఏదో చదవాలంటూ పెదవి కోరుతుంది

భలేగా కొత్త చదువు చదువు ఇలా నా ముద్దు కవిత చదువు చెలి మురిపాల కథలు చదువు

అమ్మ ఆవు ఇల్లు ఈగ చదివా ఆనాడు ప్రేమ వలపు మనసు మమత చదివా ఈనాడు

అ ఆ ఇ ఈ అక్షరాలకు కొత్త మాటలే చెప్పనా చెప్పుకో త్వరగా చెప్పుకో

అ అంటే నీపై అభిమానం ఆహ్.. ఆ అంటే నీతో ఉంటే ఆనందం హో హో హో హో

ఈ అంటే ఇలలో ఇద్దరమే అలాగా ఈ అంటే నువ్వు నేను ఈడు జోడే

ఎంత ముద్దుగా చెప్పావు ఎంత ముద్దుగా చెప్పావు పిచ్చి పిచ్చిగా నచ్చావు

అమ్మ ఆవు ఇల్లు ఈగ చదివా ఆనాడు ప్రేమ వలపు మనసు మమత చదివా ఈనాడు

ఒకటి రెండు మూడు నాల్గుకు అర్ధమేమిటో చెప్పనా చెప్పుకో.. త్వరగా చెప్పుకో..

ఒకటంటే ఒకటిగా అడుగేద్దాం.. అడుగేద్దాం రెండంటే రెండు గుండెలను ముడి పెడదాం ముడి పెడదాం

మూడంటే మూడు ముళ్ళేసి ఆ తర్వాత నాలుగు కాలాలపాటు కలిసుందాం

ఐదు అంటే నే చెబుతాను ఐదు అంటే నే చెబుతాను నా పంచ ప్రాణాలు నువ్వేగా ...

అమ్మ ఆవు ఇల్లు ఈగ చదివా ఆనాడు ప్రేమ వలపు మనసు మమత చదివా ఈనాడు

ఇంకా ఏదో చదవాలంటూ పెదవి కోరుతుంది

భలేగా కొత్త చదువు చదువు ఇలా నా ముద్దు కవిత చదువు చెలి మురిపాల కథలు చదువు

అమ్మ ఆవు ఇల్లు ఈగ చదివా ఆనాడు ప్రేమ వలపు మనసు మమత చదివా ఈనాడు

www.telugulyrics.org